APTEL 2009/31957



**జర్నలిస్టులకు గుడ్ న్యూస్!** 2 లో..

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



**గోదావరిలో పెరుగుతున్న నీటిమట్టం** 2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 25- 07- 2025 | సంపుటి : 15 | సంచిక : 343 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్

# మోడీ ఒరిజినల్ బీసీ కాదు.. కన్వర్టెడ్

- దేశానికి దశా దిశ చూపేలా తెలంగాణ కులగణన
- రాహుల్ హామీ మేరకు రాష్ట్రంలో పక్కాగా సర్వే
- రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం
- జనగణనతో పాటు కులగణనకు సర్కార్ నిర్ణయం
- బిసిల కోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం
- మీరు సభలో, మేము జంతర్‌మంతర్ వద్ద సమరం
- కులగణనపై సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలం గాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమలేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ప్రధా ని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ

మిగతా 2వ పేజీలో..



## తెలంగాణలో సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

- దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే
- రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు
- రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం
- రాహుల్, ఖర్గేలతో సిఎం రేవంత్, భట్టి తదితరుల భేటీ
- ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన ఏఐసీసీ చీఫ్ మల్లి కార్జున ఖర్గే

2 లో..



# బ్రిటన్‌తో బిజినెస్ దోస్తీ

- భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం
- ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

**నీలగిరివార్త ఇంటర్‌నెట్ డెస్క్:** భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం పీఎం మోదీ మాట్లాడుతూ భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్తపుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీలు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం

మిగతా 2వ పేజీలో..



# గులాబీల్లో ఆనందం


- ఉత్సాహంగా కేటీఆర్ బర్త్‌డే వేడుకలు
- రాష్ట్రవ్యాప్తంగా పండుగలా సంబరాలు
- ఊరూరా కేక్ కటింగ్‌లు, నీరాజనాలు
- కెటిఆర్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు
- ఎక్స్ వేదికగా రేవంత్, కవితల విషెస్
- తెలంగాణ భవన్‌లో కేక్ కోసిన కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలా గే కేటీఆర్‌కు ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని

మిగతా 2వ పేజీలో..

# ట్రంప్ టెంపర్‌మెంట్

- భారత టెక్కీలను దూరం పెట్టాలంటూ హుకుం
- అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి
- గూటుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన



**నీలగిరివార్త - ఇంటర్‌నెట్ డెస్క్ :** గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను

మిగతా 2వ పేజీలో..

# యువత, విద్యార్థులకు సమగ్ర శిక్షణ

- పోటాపోటీగా జాగృతి, బిఆర్ఎస్ కార్యక్రమాలు
- 26న కొంపల్లిలో జాగృతి, నాచారంలో బిఆర్ఎస్ శిక్షణ



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని మరింత పెంచేందుకు బిఆర్ఎస్, జాగృతి సంస్థలు వేర్వేరు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నారు ఈ నెల 26న రెండు

మిగతా 2వ పేజీలో..

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

- దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా
- ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్నప్రభుత్వం
- ఈ లక్ష్య సాధనలో పెట్టుబడులు పెట్టండి
- ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ లక్ష్యసాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను శ్రీధర్‌బాబు కోరారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో మాట్లాడారు. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు(7.6శాతం) కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ

మిగతా 2వ పేజీలో..



## అనిల్ అంబానీ ఆఫీసుల్లో సోదాలు


- ఆర్థిక అవతవకలపై ఫిర్యాదులతో చర్యలు

**ముంబయి :** మనీ లాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ, ముంబైలోని రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై ఇడి గురువారం దాడులు చేపట్టిందని అధికారులు తెలిపారు. భారీ ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సిబిఐ 2 ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నాయి. ఆపరేషన్‌లో

మిగతా 2వ పేజీలో..

# ఎపికి సాగర్ కుడికాల్వ నీరు

- అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం
- కెఆర్ఎంబికి ఫిర్యాదు చేసిన తెలంగాణ



**హైదరాబాద్- నీలగిరివార్త :** శ్రీశైలం జలాశయం నిండక ముందే వచ్చిన వరదను వచ్చినట్టే నీటిని తరలించుకుపోతున్న ఏపీ దృష్టి ఇప్పుడు నాగార్జున సాగర్ పై పడిందని, కేఆర్ఎంబీ అనుమతి లేకుండా తాగు అవసరాల పేరుతో సాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేసుకున్నారు. దీనిపై తెలంగాణ కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. 2023 నవంబర్ 30న ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏపి అధికారులు పోలీస్ బలగాలతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పై దౌర్జన్యంగా ప్రవేశించి ఏపీ వైపు నుంచి 13 గేట్లు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాణ పై తెలుగు రాష్ట్రాల మధ్య వివాద రగిలింది. సాగర్ ప్రాజెక్టు సమస్యను పరిష్కరించేందుకు కేఆర్ఎంబి కృష్ణా రివర్ యాజమాన్యం బోర్డు రంగంలోకి దిగింది. నీటి వాటాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సద్దుమణిగేలా నీటిని ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలు కేటాయింపు

మిగతా 2వ పేజీలో..

# క్వాంటం వ్యాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం

- అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు
- చంద్రబాబుతో సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం
- అమరావతిలో ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు సూచన




**అమరావతి- నీలగిరివార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమారవతి క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో అమరావతిలో సెంటర్

మిగతా 2వ పేజీలో..

# పుష్ప సినిమాను తలదన్నేలా..

- జేసీబీతో తవ్వుతుండగా కుప్పలు తెప్పలుగా
- సూర్యాపేట జిల్లా రామాపురం కేంద్రంగా
- ఏకంగా 178 బ్రాండ్లు కల్తీ మద్యం గుర్తింపు
- గుంటూరు జిల్లా రేపల్లెలో కల్తీ మద్యం రాకెట్
- తీగలాగితే డొంక తెలంగాణలో గుట్టురట్టు?
- హైదరాబాద్ నుంచి రెక్టిఫైడ్ స్పిరిట్ సరఫరా
- ఎక్సైజ్ శాఖ దర్యాప్తు





**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :** రాష్ట్రంలో వెలుగుచూసిన కల్తీ మద్యం రాకెట్ మందుబాబులను కలవరపెడుతోంది. పట్టుబడ్డ కల్తీ మద్యం రాకెట్‌లో ఏకంగా 178 బ్రాండ్లను కల్తీ చేసినట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఏపీలోని గుంటూరు జిల్లా రేపల్లెలో ఎక్సైజ్ పోలీసులు కల్తీ మద్యాన్ని పట్టుకున్నారు. దీంతో తీగ లాగితే డొంకంతా కదిలినట్టు తెలంగాణలో ఈ రాకెట్

మిగతా 2వ పేజీలో..

# స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల సంఘం

- కర్నాటకలో చీటింగ్ ఆధారం తమవద్ద ఉంది
- మీడియాతో విపక్షనేత రాహుల్ గాంధీ




**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఈసీ స్వతంత్రంగా తన పని తాను చేయడం లేదని కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటకలోని ఒక నియోజకవర్గంలో ఈసీ చీటింగ్ చేసిందని.. ఇందుకు సంబంధించిన 100 శాతం ఆధారం తమ పార్టీ వద్ద ఉందన్నారు. కర్నాటకలో మేం ఒక నియో జకవర్గాన్ని పరిశీలించగా.. వేల సంఖ్యలో అర్హత లేని కొత్త ఓటర్లను ఈసీ జాబితాలో చేర్చినట్లు గుర్తించా మని.. ఇందుకు సంబంధించిన ఆధారం తమ దగ్గర ఉందని పేర్కొన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో కొత్త

మిగతా 2వ పేజీలో..



## బిఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కు

- సిఎం రేవంత్ వైఖరిలో మార్పే నిదర్శనం
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరంలపై నత్తనడక విచారణలు
- బిజెపి ఉపాధ్యక్షురాలు డికె అరుణ విమర్శలు

2 లో..

నీలగిరి వార్త

శుక్రవారం
25- 07- 2025



## జర్నలిస్ట్‌లకు గుడ్ న్యూస్!

- తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ
- వచ్చే వారం జర్నలిస్ట్‌లకు కొత్త అక్రిడిటేషన్లు
- ఈ కార్డులు ఇచ్చిన వెంటనే హెల్త్ కార్డులు

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

జర్నలిస్టులకు సంబంధించి కీలకమైన మూడు ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే జర్నలిస్ట్‌లకు కొత్త అక్రిడిటేషన్లు ఇస్తామని ప్రకటించారు. గురువారం ఖమ్మం జిల్లాలోని వైరాలో టీయూ డబ్ల్యూ జే (ఐజేయూ) నాలుగవ జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వచ్చే వారంలో అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో యూనియన్ నాయకులతో చర్చించి ఫైనల్ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత వెంటనే హెల్త్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి సుప్రీంకోర్టులో ఉండటంతో న్యాయ నిపుణులతో చర్చించి ఎలాంటి ఆటంకం కలగకుండా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని మాటిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఉద్ఘాటించారు. జర్నలిస్టులకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

## యువత, విద్యార్థులకు సమగ్ర శిక్షణ

మొదటిపేజీ తరువాయి..

కీలక కార్యక్రమాలు జరగనున్నాయి. ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి సంస్థ యువత,మహిళలను నాయకులుగా తీర్చి దిద్దే లక్ష్యంతో కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో లీడర్ శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది. ఈ శిక్షణలో నాయకత్వం, కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడంతో పాటు, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, రాజకీయాలపై అవగాహన కల్పిస్తారు. అదే రోజు, భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభా గం నాచారంలోని ఓకన్వెన్షన్‌లో రాష్ట్రస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ రెండు కార్యక్రమాలు రాష్ట్రంలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడనున్నాయి. నాచారంలోని కన్వెన్షన్‌లో బీఆర్ ఎస్ విద్యార్థి విభాగ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్‌రావు ప్రధాన వక్తలుగా పాల్గొననున్నారు. యువ విద్యార్థులను రాజకీయంగా చైతన్యవంతం చేయడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం, రాష్ట్ర అభివృద్ధిలో వారి పాత్రను బలోపేతం చేయడమే ఈ సమావేశం లక్ష్యం.

## పుష్ప సినిమాను తలదన్నేలా..

మొదటిపేజీ తరువాయి..

గుట్టురట్టయింది. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామాపురంకు చెందిన శివశంకర్ ఆ ప్రాంతంలో మద్యం దుకాణాలను నిర్వహిస్తున్నాడు. ఈజీ మనీ కోసం మద్యం తయారీకి పథకం వేశాడు. స్నేహితుడు సూర్య ప్రకాష్, ఏపీ దుర్గికి చెందిన శ్రీరామ్ మహేష్‌తో కలిసి,సూర్యప్రకాష్‌కు చెందిన పాతబడిన రైస్ మిల్లును నకిలీ మద్యాన్ని తయారీ కేంద్రంగా చేసుకున్నారు. హైదరాబాద్ లోని ఫార్మా కంపెనీల నుంచి రెక్టిఫైడ్ స్పిరిట్‌ను కొనుగోలు చేసి నీళ్లు కలిపి, ఒరిజినల్ ఖాళీ బాటిల్స్‌ను సేకరించి అందులో సగం నీళ్లు, కొంత స్పిరిట్, కొంత మద్యం కలిపి సీల్ వేసి ఏకంగా 178 బ్రాండ్లనే కల్తీ చేశారు. ఈ కల్తీ మద్యాన్ని ఏపీలోని పలు ప్రాంతాలకు సరఫరా చేసింది. తాజాగా గుంటూరు జిల్లా రేపల్లెలో మద్యం షాపు తనిఖీల్లో కల్తీ మద్యం బయటప డింది. దీంతో తీగలాగితే డొంక కదిలినట్టుగా ఈ రాకెట్ గుట్టు రట్టయింది. నాలుగు రోజుల క్రితం ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రామాపురంలోని పాతబడిన రైస్ మిల్‌పై దాడి చేశారు. 38 కార్టన్ల ఎంసీ విస్కీ క్వార్టర్ సీసాలు, 11,800 ఖాళీ బాటిళ్లు, 42.8 కిలోల మూతలు, 7,814 లేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నకిలీ మద్యాన్ని పోలీసులకు పట్టుబడకుండా పంట పొలాల్లో గుంతలు తీసి దాచారు. జెసీబీలతో తవ్వకాలను చేపట్టి కల్తీ మద్యాన్ని ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు వెలికి తీశారు. ఇప్పటివరకు రూ. 22.50 లక్షల నకిలీ మద్యం నిల్వలను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## క్వాంటం వ్యాలీలో క్యూపిఐఏఐ..

మొదటిపేజీ తరువాయి..

ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. సిఎం చంద్రబాబుతో క్యూపిఐఎఐ సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీ క్యూపిఐఎఐ సంస్థ భాగస్వామ్యం అయ్యారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.

## అనిల్ అంబానీ ఆఫీసుల్లో సోదాలు

మొదటిపేజీ తరువాయి..

భాగంగా ఈ కేసుతో సంబంధం ఉన్న 50కి పైగా సంస్థలపై ఇడి అధికారులు దాడులు చేసి రికార్డులను పరిశీలిస్తోంది. 25మందికి పైగా వ్యక్తులను ప్రశ్నిస్తోంది. సుమారు 35 ప్రదేశాల్లో దర్యాప్తు సంస్థ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రణాళికాబద్ధంగా, ముందస్తు ఆలోచనతో రూపొందించిన పథకంతో బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడి దారులు మరియు ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజా ధనాన్ని స్వాహా చేసినట్లు ఇడి ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. రుణాలను సులభతరం చేయడానికి యెస్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ప్రమోటర్లు సహా సీనియర్ బ్యాంక్ అధికారులకు లంచం ఇచ్చినట్లు- తెలిపింది. 2017-2019 మధ్య, యెస్ బ్యాంక్ రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ కింద ఉన్న ఆర్ఏజిఏ కంపెనీలకు సుమారు రూ.3,000 కోట్ల రుణాలను మంజూరు చేశారని పేర్కొంది. యెస్ బ్యాంక్ ప్రమోటర్లు రుణాలు మంజూరు చేయడానికి ముందు వారి ప్రైవేట్ ఆధీనంలో ఉన్న కంపెనీల్లో చెల్లింపులను తీసుకునేందుకు వీలుగా చట్టవిరుద్ధమైన క్విడ్ ప్రోకో జరిగినట్లు ఇడి స్పష్టం చేసింది.

# తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక ఉద్యమం

- దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే
- రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు
- రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయ పోరాటం
- రాహుల్, ఖర్గేలతో సిఎం రేవంత్, భట్టి తదితరుల భేటీ
- ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లి కార్జున ఖర్గే



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ఖర్గే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కి చెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని మల్లికార్జునఖర్గే స్పష్టం చేశారు. దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని... కానీ 50శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని ఖర్గే ప్రశ్నించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుందని చెప్పారు.

# మోడీ ఒరిజినల్ బీసి కాదు.. కన్వర్టెడ్

మొదటిపేజీ తరువాయి..

కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

- సిఎం రేవంత్ వైఖరిలో మార్పే నిదర్శనం
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరంలపై నత్తనడక విచారణలు
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ - కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాల అసలైన రూపం బయట పడిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రకటన విడుదల చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం తదితర కేసులపై నత్తనడక విచారణలు రేవంత్ చిత్తశుద్ధిపై అనుమానలు కలుగుతున్నాయని అన్నారు. ఇందులో ఆమె అనేక అంశాలపై తనదైన శైలిలో వివరిం చారు. రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే 'హైడ్ అండ్ సీక్' రాజకీయ నాటకం కొనసాగుతోందని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఫోన్ ట్యాపింగ్, వ్యక్తిగత నిఘా, గోప్యత ఉల్లంఘనలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపణలు చేశారన్నారు. తనతో పాటు తన కుటుంబం ఫోన్లు ట్యాపింగ్‌కు పాల్పడ్డారని మాట్లాడారని కానీ, ఇప్పుడు ఆయన



అవన్నీ మరిచినట్టుగా, ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటే తనకు నోటీసులు వచ్చేవి కదా అనే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. అలాంటప్పుడు గతంలో రేవంత్ రెడ్డి చేసిన ఆరో పణలు నాటకమా..? లేక ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీతో కుదిరిన ప్యాకేజీ డీలే కారణమా..? అనే అనుమానం కలుగుతోందని అన్నారు. బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య ప్యాకేజీ బేరాలు కుదిరాయనడానికి ఇది స్పష్టమైన నిదర్శనమని తెలిపారు.

## స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల సంఘం

మొదటిపేజీ తరువాయి..

ఓటర్లు 45, 50, 60, 65, వేల మంది వరకు ఉంటున్నారని అనుమానం వ్యక్తం చేశారు. బీహార్ లో కూడా ఇప్పుడే ఇదే విధమైన మోసానికి ఈసీ పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘానికి ఒక్కటే చెప్పాలనుకుంటు న్నానని.. ఈ తప్పుల నుంచి మీరు తప్పించుకోలేరు. ఒకవేళ మేం తప్పించుకుంటా మనుకుంటే అది మీ పొరపాటే. తప్పు చేసిన ఏ ఒక్క అధికారిని వదలిపెట్టమని హెచ్చరించారు రాహుల్ గాంధీ. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప‌క్రియ గురించి మీడియా ప్రశ్నించగా పై విధంగా రాహుల్ రియాక్ట్ అయ్యారు. రాహుల్ గాంధీ ఆరోపణలపై ఈసీ రియాక్ట్ అయ్యింది. నిరాధారమైన ఆరోపణలు చేయొద్దని సూచించింది. ఎన్నికల పిటిషన్లపై న్యాయస్థానాల్లో తీర్పు వచ్చే వరకు వేచి చూడాలని చెప్పింది.

## గోదావరిలో పెరుగుతున్న నీటిమట్టం

**భద్రాచలం- నీలగిరివార్త :**


తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. భద్రాచలం వద్ద గురువారం ఉదయం గోదావరి నీటిమట్టం 21 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది.

సీతమ్మ వాగులోకి నీరు చేరడంతో నార చీరల ప్రాంతానికి పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు గోదావరి తీరంలో ప్రజలను అప్రమత్తం చేశారు.

## బ్రిటన్‌తో బిజినెస్ దోస్తీ

మొదటిపేజీ తరువాయి..

విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... ఆదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్య వాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఎఫ్‌టీ-ఏపై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆంగ్లంలో ప్రసంగిస్తుండగా.. దాన్ని అనువదిస్తున్న హిందీ ట్రాన్స్‌లేటర్ కాస్త ఇబ్బంది పడ్డారు. దీన్ని గుర్తించిన ప్రధాని మోదీ.. ఇబ్బంది పడకండి. అక్కడక్కడ ఇంగ్లీష్ పదాలను ఉపయోగించొచ్చు. దాని గురించి చింతించకండి అని పేర్కొన్నారు. జరిగిన దానికి అనువాదకురాలు క్షమాపణలు చెప్పగా.. పర్లేదరటూ పరిస్థితిని చక్కదిద్దారు. ఇదంతా గమనించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్ చిరునవ్వులు చిందించారు. 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం' పేరుతో చేసుకున్న ఒప్పందంపై ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు సంతకాలు చేశారు. దీని ద్వారా భారత్- బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంతోపాటు ఇరుదేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా.

## గులాబీల్లో ఆనందం

మొదటిపేజీ తరువాయి..

ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహిం చారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కలిశారు.

## ట్రంప్ టెంపర్‌మెంట్

మొదటిపేజీ తరువాయి..

రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టుబడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదాంమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు.

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

వాటా 5 శాతానికి పైగా ఉంది అందుకే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు అన్నారు. రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు.

## ఎపికి సాగర్ కుడికాల్వ నీరు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. దీంతోపాటు- ప్రాజెక్టు నిర్వహణ విషయంలో సైతం ప్రాజెక్టు 26 గేట్లలో తెలంగాణ వైపున్న13 గేట్లను తెలంగాణ అధికారులు ఏపీ వైపు ఉన్న 13 గేట్ల నిర్వహణ ఆయా రాష్ట్రాల అధికారులే మైం-టైన్ చేసేలా కేఆర్ ఎంబీ ఆదేశాలను జారీ చేసింది. అప్పటినుంచి భద్రత విషయంలో కేంద్ర సీఆర్పీఎఫ్ బలగాలు నాగార్జున సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సుమారు 18 నెలల పాటు ఇటు తెలంగాణ అటు ఏపీ వైపు భద్రత బలగాలు డ్యాం పై విధులు నిర్వహించారు. సాగర్ ప్రాజెక్టు పై నెలకొన్న ప్రాజెక్టు నిర్వహణ, భద్రత, నీటి వాటాల పంపకం, మరమ్మతుల వంటి విషయంలో కేఆర్ ఎంబీ తీసుకుని నిర్ణయాలకు ఆదేశాలకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి పని చేస్తున్నాయి. కానీ తాజాగానిన్న ఏపీ అధికారులు కేఆర్ ఎంబీ నిబం ధనలను ఉల్లంఘించి సాగర్ నుంచి కుడికాలువకు అక్రమంగా నీటిని వదిలారు. దీంతో మరోసారి రాష్ట్రాల మధ్య జలవివాదం రేకెత్తింది. సాగర్ కుడి కాల్వకు అక్రమ నీటి తరలింపును వెంటనే ఆపాలని కోరుతూ తెలంగాణ ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# జర్నలిస్టుల ఇంటి బిల్లులు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి



నీలగిరి వార్త నారాయణఖేడ్ జూలై 24:
జర్నలిస్టులకు ఇంటినిర్మాణాల బిల్లు ఇవ్వాలని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికు ఖేడ్ జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపూర్ చౌరస్తా వద్ద గల ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా ప్రభుత్వం 43 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించారు. అప్పటి తహశీల్దార్ జర్నలిస్ట్ లకు ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. పట్టాలు తీసుకున్న జర్నలిస్టులు కేటాయించిన స్థలాల్లో కొందరు ఇంటి నిర్మాణం ప్రారంభించారు,కొందరి ఇంటి నిర్మాణం పూర్తి కాగా మరి కొందరు ఇంటి నిర్మాణం కొనసాగుతుంది. అందుకోసం ఇంటి నిర్మాణాల కోసం బిల్లులు, అనుమతులు మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో బిల్లులు అందేల చూస్తుమన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అమృత్, మధుసూదన్ రెడ్డి, వి.పుండరీకం,గోవర్ధన్ రెడ్డి,కృష్ణ,చోటు,ఎం.ఏ ఖైసర్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందుతురాలికి 03 సంవత్సరాల జైలు శిక్ష జరిమానా

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ తెలిపారు .ఎల్లారెడ్డిపేట్ మండలం నారాయణపూర్ కు చెందిన కోనేటి రవి రాజమణి దంపతుల కూతురు ప్రేమలత ప్రేమ వివాహం చేసుకోవడానికి బొర్రోజు జనార్దన్ కూతురు సహకరించిందనే అనుమానంతో తిప్పపూర్ వార్డ్ వేములవాడకు చెందిన బొర్రోజు జనార్దన్ తండ్రి రగున్నాథం ఇంటికి వచ్చిన కోనేటి రవి భార్య రాజమని బొర్రోజు జనార్దన్ కూతురితో మాట్లాడతానని నమ్మించి బిల్డింగ్ పైకి తీసుకెళ్లి కిందకు తోసేసి చంపడానికి ప్రయత్నం చేయగా బొర్రోజు జనార్దన్ కూతురికి తీవ్ర గాయాలు కాగా బొర్రోజు జనార్దన్ తేదీ 7 ఫిబ్రవరి రోజు వేములవాడ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ మాలకొండ రాయుడు కేసు నమోదు చేయగా దర్యాప్తు అధికారి అయిన సి.ఐ వెంకటేష్ దర్యాప్తు అనంతరం కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సిఎమ్ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు కానిస్టేబుల్ మధుసూదన్ కోర్టు కానిస్టేబుల్ సురేష్ లు కోర్టు లో సాక్ష్యులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజిరెడ్డి వాధించగా కేసు పూర్వపాలను పరిశీలించి అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాధవ్ నిందుతునికి 03 సంవత్సరాల జైలు శిక్ష1000 రూపాయల జరిమాన విధించినట్లు వేములవాడ టౌన్ సి.ఐ వీర ప్రసాద్ తెలిపారు పైకేసులో నింధితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు ఎస్ఐ మాలకొండ రాయుడు అప్పటి సిఐ వెంకటేష్ ప్రస్తుత సిఐ వీర ప్రసాద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీరెడ్డి సిఎమ్ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు సిఎమ్ఎస్ కానిస్టేబుల్ మధుసుదన్ కోర్ట్ కానిస్టేబుల్ సురేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మాజీ ఎంపిపి గంగం స్వరూప మహేష్ ఆర్థిక సహాయం



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన లింగంపెల్లి నారాయణ అనే వ్యక్తికి చెందిన లాండ్రి షాప్ గత వారం షాట్ షర్క్యుట్ తో అగ్ని ప్రమాదం జరిగి ఆస్థి నష్టం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రుద్రంగి మండల మాజీ ఎంపిపి గంగం స్వరూప మహేష్,కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా నారాయణకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన నారయణ కు జీవనోపాధి అయిన లాండ్రి షాపు కాలిపోవడం దురదృష్టకరమని అన్నరు ఇచ్చట బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపల్లి గ్రామంలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేసీఆర్ కిట్టు పంపిణీ



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా అనంతపల్లి గ్రామంలో కేసీఆర్ కిట్టులు పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ బిఆర్ఎస్ మండల నాయకులు పర్స మల్లేశం బిఆర్ఎస్ వై మండల నాయకులు మల్లారపు చందు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఆలువల రాజయ్య శ్రీనివాస్ రెడ్డి పర్శరాములు జాగిరి రామస్వామి జంగ ఓదెలు దేవయ్య గంగధర అంజయ్య గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

# సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా

**శాంతి భద్రతలకు విఘాతం కలిగించేల సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే జైలు శిక్షలు తప్పవు.**

**వాస్తవాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**

**జిల్లాలో సోషల్ మీడియా ట్రాకింగ్ సెల్ ఏర్పాటు ఎస్పీ మహేష్ బి.గితే**



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
సామాజిక మాధ్యమాల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టేల ఒక వర్గాన్ని, పార్టీని టార్గెట్ గా చేసుకొని పోస్టులు పెట్టె వారిపై శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టె వారిపై వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేసే వారిపై ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా పోస్టులు పెట్టె వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు సామాజిక మధ్యమల్లో ట్విటర్ఫేస్‌బుక్ వాట్సాప్ ఇతర సోషల్ మీడియా వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా ట్రాకింగ్ విభాగం ప్రతి పోస్టును నిశితంగా పరిశీలించడం జరుగుతుందని జిల్లాలో సోషల్ మీడియా విభాగం ద్వారా సోషల్ మీడియా పోస్టులపై 24ఐ7 నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందని ఈసందర్భంగా హెచ్చరించారు సామాజిక మధ్యమల్లో మతవిద్వేషాలు ఒక వర్గాన్ని పార్టీని టార్గెట్ గా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులపై వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేసే వారి సమాచారం సోషల్ మీడియా ట్రాకింగ్ సెల్ 8712537826 నంబర్ కి మెసేజ్ రూపంలో పంపగలరు.

# బీసీ బిల్లులు ఆర్డినెన్స్‌కు ఇంకా ఆమోదం.. తెలుపని గవర్నర్ సర్వత్రా ఉత్కంఠ

**బీసీ బిల్లులను రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన బీజేపీ నేతలు కేంద్రంలో 9వ షెడ్యూల్లో చేర్చడం సాధ్యం కాదనడమెందుకు!**

**తమిళనాడులో సాధ్యమెలా? తెలంగాణలో అసాధ్యమెలా? బీసీలకు సమన్యాయం వద్దా?**

**బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్**

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



బీసీలకు స్థానిక ఎన్నికల్లో విద్య ఉపాధి ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ఆమోదం చేసి కేంద్ర ప్రభుత్వం ఆమోదం కై పంపిన ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తెలంగాణ పంతాయతీరాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 285(ఏ) నుసవరించాలని ఇప్పటి వరకు ఉన్న రిజర్వేషన్ల గరిష్ఠ పరిమితిని ఎత్తివేయాలని స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకూడదంటూ సెక్షన్ 285(ఏ)లో ఉన్న నిబంధనలను సవరించుటకై నిర్ణయం తీసు ఆర్డినెన్స్ ను రూపొందించి గవర్నర్ ఆమోధంకై పంపించిన ఆర్డినెన్స్ విషయంలో గవర్నర్ ఇంకను ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడంతో సర్వత్ర ఉత్కంఠ నెలకొన్నధని పొలాస నరేందర్ అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల జాప్యంతో పలువురు కోర్టును ఆశ్రయించగా ఈ నెల 25 లోపున రిజర్వేషన్లు ఖరారు చేయాలని సెప్టెంబర్ 30 లోపున ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని హై కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం తెలిసిందేనని రేపటితో కోర్టు విధించిన ప్రభుత్వం చట్టబద్ధంగా శాస్త్రీయంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తుందోనని బీసీ వర్గాలు సామాజిక వే త్తలు, న్యాయ నిపు ణులు ఎదిరి చూస్తు న్నా రని నరేందర్ అ న్నారు బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదానికి అసెంబ్లీలో ఏకగ్రీవం గా అంగీకరించిన బీజేపీ నేతలు, పార్లమెంట్లో ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడం కుదరదని బాహాటంగా తెలుపడం విడ్డూరంగా ఉందని తమి ళనా డులో రిజర్వేషన్ల పెంపు సాధ్యమైనప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యపడదని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అఖిలపక్షం నేతలు సమన్వయంతో వ్యవహరించి బీసీ రిజర్వేషన్ల అంశం వివాదాస్పదం కాకుండా చట్టబద్ధంగా శాస్త్రీయంగా బిల్లుల ఆమోదం పొందేలా కృషి చేయాలని లేని యెడల బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందనీ నరేందర్ అన్నారు.

# గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండగడుతుంది

**అనుపురంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు గిఫ్ట్ ఎ స్మైల్ లో భాగంగా తల్లి బిడ్డలకు కేసిఆర్ కిట్ వేములవాడ మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి**










నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు మహిళా మణులతో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి అన్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు అనంతరం తల్లి బిడ్డలకు కెసిఆర్ కిట్ ను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన మహిళలకు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా కెసిఆర్ కిట్ ను అందజేశామని తెలిపారు గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన తల్లి బిడ్డలకు కెసిఆర్ కిట్ ను అందజేశామని అలాగే అమ్మాయి పుడితే 13000 అబ్బాయి పుడితే 12 వేల రూపాయలు అందించమని అన్నారు కానీ ప్రస్తుత ప్రభుత్వం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్నిటిని ఎండగడుతుందని విమర్శించారు రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపడుతుందని కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు కార్యక్రమంలో అనుపురం గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ కొండపల్లి వెంకటరమణారావు బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ వనపట్ల సందీప్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ కర్రె శ్రీనివాస్ చిట్ల సతీష్ వనపట్ల నరసింహ రెడ్డి ఎర్రం ముత్తయ్య శీలం రాంచెంద్ర రెడ్డి దుంతుల శ్రీనివాస్ రెడ్డి వనపట్ల అనిల్ రెడ్డి రాసురి వెంకటేశం వనపట్ల రాజిరెడ్డి గాదె రాజమల్లు ఎర్రం రవీందర్ విలాసాగర్ శేఖర్ నాంపల్లి రాములు వేముల అనిల్ రెడ్డి మిర్యాల సత్యం మేచినేని కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

**రాజన్నకు కోడెమొక్కు చెల్లించిన బిఆర్ఎస్ నాయకులు**

**గిఫ్ట్ ఎ స్మైల్‌లో భాగంగా బాలింతలకు కెసిఆర్ కిట్ అందజేసిన నాయకులు**



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి తారక రామారావు జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ముందుగా వేములవాడ రాజరాజేశ్వర స్వామికి కోడెమొక్కులు చెల్లించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం చల్మెడ లక్ష్మి నరసింహ రావు క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గిఫ్ట్ ఎ స్మైల్ లో భాగంగా బాలింతలకు 200 ల కెసిఆర్ కిట్ లను అందజేశారు ఈ సందర్భంగా బాలింతలు మాట్లాడుతూ కేటీఆర్ జన్మదిన సందర్భంగా కెసిఆర్ కిట్లను అందజేయడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం లోకి రావడం ఖాయమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ప్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ మాజీ కౌన్సిలర్ లు నిమ్మశెట్టి విజయ్ మారం కుమార్ నరాల శేఖర్ జోగిని శంకర్ సిరిగిరి చందు నాయకులు నరాల దేవేందర్ వాసాల శ్రీనివాస్ నీలం శేఖర్ వెంగళ శ్రీకాంత్ గౌడ్ ప్రేమ్ చారి మల్లేశం వెంకట్ రెడ్డి ముద్రకోల వెంకన్న కొండ కనుకయ్య సుంకపాక రాజు రవిచంద్ర గౌడ్ కమలాకర్ రెడ్డి అంజద్ పాషా పర్వేజ ఉమర్ రఫీ పోతు అనిల్ కుమార్ మంత సందీప్ సాయి పటేల్ మిద్దె వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల సాధనకు చేపట్టిన 3 స్థాయిల్లో నిరసన





నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
ఉపాధ్యాయులడీటీఎఫ్ బూర సదానందం టీపీటీఎఫ్ బొజ్జ కృష్ణ వేములవాడ అర్బన్ మండల ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల సాధనకు చేపట్టిన 3 స్థాయిల్లో నిరసన కార్యక్రమంలో భాగంగా వేములవాడ అర్బన్ మండల తాహసిల్దార్ భోజన విరామ సమయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మండలం లోని అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డీటీఎఫ్ బూర సదానందం టీపీటీఎఫ్ బొజ్జ కృష్ణ,పార్వతీ తిరుపతి చకినాల రామచంద్రం శ్రీరామోజు శ్రీనివాస్ రజిని రాణి పిఆర్టీయు టీజీ ఏం హరికృష్ణ సత్యనారాయణ ఇంకా వికృతి లక్ష్మీ నారాయణ రాజు వెంకటేశం కిషన్ రమణారెడ్డి మహిళా ఉపాధ్యాయులు అమరేశ్వరీ రజిత కలపల్లవి శ్రీలత మాధవి నీరజ పద్మ మొదలైన వారు పాల్గొన్నారు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రతిప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు








నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
కేక్ కట్ చేసి 'గిఫ్ట్ ఏ స్మైల్' లో భాగంగా కేసీఆర్ కిట్లను ప్రభుత్వ ఆసుపత్రిలో పంపిణీ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో కోడె మొక్కు చెల్లించి ప్రత్యేక పూజలు చేసి అనంతరం కేక్ కట్ చేసి గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా కేసీఆర్ కిట్లను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పంపిణీ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థం రాజు మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన బిజెపి కిసాన్ మోర్చా నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ కిస్సాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతులకు 2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలనీ, రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ భీమాను అమలు చేయాలనీ, నకిలి విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకొనుటకు ప్రతి జిల్లాలో ఒక ఐ పి స్థాయిలో అధికారి స్థాయిలో విజిలెన్స్ లో మానిటేరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలనీ, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను అందించాలని డిమాండ్ చేశారు. అలాగే పండ్ల తోటల రైతులను ఆదుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు గంగారెడ్డి, మహిపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బీజేపీ నాయకులు నరేందర్ రెడ్డి, లింగారావు, రవీందర్, రాజ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు గుడ్ న్యూస్..

**తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన**

**వచ్చే వారం జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్లు**




ఖమ్మం జిల్లా: జర్నలిస్టులకు సంబంధించి కీలకమైన మూడు ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఇవాళ(గురువారం, జులై 24) ఖమ్మం జిల్లాలోని వైరాలో టీయూడబ్ల్యూ జే (ఐజేయూ) నాల్గో జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

**వచ్చేవారంలో అక్రిడిటేషన్ కార్డులు: మంత్రి పొంగులేటి**

వచ్చేవారంలో అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో యూనియన్ నాయకులతో చర్చించి ఫైనల్ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత వెంటనే హెల్త్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి సుప్రీంకోర్టులో ఉండటంతో న్యాయ నిపుణులతో చర్చించి ఎలాంటి ఆటంకం కలగకుండా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని మాటిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఉద్ఘాటించారు. జర్నలిస్టులకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు..

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంత మొల్ల దయాకర్ రెడ్డి**



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబుపేట మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కు జన్మదిన వేడుకలు జరపడం జరిగింది తెలంగాణ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే నాయకుడు, యువతకు మార్గదర్శి, తెలంగాణను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దిన దార్శనికుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది బి ఆర్ఎస్ పార్టీ నవాబుపేట మండల అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో కార్య నిర్వహణ అధ్యక్షులు గణపురం శాంత్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి , రైతు సంగం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, బి మాణిక్ రెడ్డి, ఏక్ మామిడి మాజీ ఎంపీటీసీ పురుషోత్తం చారి, ప్రచార కార్యదర్శి :- వెంకట్ రెడ్డి ఎస్.సి. సెల్ అధ్యక్షులు :- కావలి రాజు యువజన విభాగం అధ్యక్షులు సంతోష్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు: తలరి శేఖర్‌సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి కేకుమార్ కార్యదర్శి:- ఇబ్రహీం సీనియర్ నాయకులు ముకుంద రెడ్డి,ప్రసాద్, శీను, భాగయ్య. , నగేష్,ఆసిఫ్,రవి,మహమ్మద్, షాబిజ్,వెంకటయ్య,లింగ, పార్టీ కార్యదర్శి మహేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు),జూలై 24,**

మునగాల:తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) జన్మదిన వేడుకలను మునగాల మండల బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తోగరు రమేష్ మాట్లాడుతూ, తెలంగాణరాష్ట్ర అభివృద్ధి నిరంతరం కృషి చేసిన వ్యక్తి కేటీఆర్ అని,రాష్ట్రంలో కేటీఆర్ ఐటి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఐటీ రంగం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని ,పార్టీ కార్యకర్తకు ఎటువంటి ఆపద వచ్చిన వెంటనే స్పందించి ఆదుకునే నాయకుడని, అలాంటి నికాసైన నాయకుడిని మనం ఎప్పుడూ చూడలేమని, వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు కోల ఉపేందర్, గడ్డం లింగయ్య, వేట శివాజీ, నల్లపాటి నాగేశ్వరరావు, నారగాని వెంకన్న, ఇంద్రకరణ్ రెడ్డి, వల్లోజు నరసింహారావు, గురుమూర్తి, ఎల్పి రామయ్య, ఎస్కే సైదా,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు : కార్యదర్శి సన్యాసిరావు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



మండల కేంద్రంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో వి హేమ సుందర్ రావు, డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్ చంద్ర శేఖర్ పర్యవేక్షణలో గ్రామాల్లోని డ్రైనేజీలు పరిశుభ్రపరచడమే కాకుండా తుప్పలను తొలగించి ఎప్పటికప్పుడు వాటిని తరలించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్లాస్టిక్ సంచులు కవర్లు గ్లాసులు వాడకుండా ఉండాలని పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంటే దోమలను నివారించే సంపూర్ణ ఆరోగ్యంతో ఉండగలమన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి



**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

గురువారం పరిగి నియోజకవర్గంలో సాంఘీక సంక్షేమ బాలుర పాఠశాల / కళాశాల మరియు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు పాఠశాలల ను సందర్శించి తరగతి గది, వంటశాల, ఆహారం నాణ్యత, బియ్యం నాణ్యత ను, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో భోజనం అందించాలని, ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల పఠన సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుక దేవి, ఆర్ డి ఓ వాసు చంద్ర,తహసిల్దార్ వెంకటేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ప్రమోషన్ చేపట్టాలి

**ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి.**

**పెండింగ్ బిల్లులను వెంటనే విడుదలచేయాలి**

**టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం**



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) దశలవారీ ఆందోళనా కార్యక్రమాలలో భాగంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ వికారాబాద్ జిల్లా టీఎస్ యుటిఎఫ్ నవాబ్ పేట మండల కమిటీ మండల తహసీల్దారు ద్వారా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కు టీఎస్ యుటిఎఫ్ నవాబ్ పేట మండల అధ్యక్షులు కె .రవి ఆధ్వర్యంలో వినతిపత్రం పంపించడం జరిగింది ఈ ఆసందర్భంగా టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం జిల్లా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనలను సవరించి 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచరు ఉండేలా చూడాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రవేశపెట్టి, బడి ఈడు పిల్లలు ప్రైవేటుకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్లు విడుదల చేయాలన్నారు. పెండింగ్ బిల్లులు, కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలీ....

# వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- పల్వంచ వాగును సందర్శించిన జిల్లా ఎస్పీ**

**- అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి : జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాచారెడ్డి మండలంలోని పాల్వంచ వాగు ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది.

జిల్లాలో కురుస్తున్న వర్షాల వలన నదులు, వాగులు, వంకలు,చెరువులు పొంగి ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు.

ఇలాంటి సమయంలో జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు, వాగుల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందరు అందుబాటులో ఉండే విధంగా ఇప్పటికే సూచించడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.

# ప్రతి ఇంట యాంటీ లార్వా ఆపరేషన్

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



సిరిజాం పంచాయితీ సచివాలయ పరిధిలో డెంగీ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, ఏఎన్ఎం సుగుణకుమారి ల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎమ్మెల్ హెచ్ పి, బృందం ఇంటింటికీ తిరిగి నిలువ నీటిని పారబోసి నిల్వ నీరు లేకుండా చూడాలని ప్రజలకు సూచించారు. ఇళ్ల వద్ద టైర్లు ,రుబ్బురోలు, కొబ్బరి చిప్పలు, కొబ్బరి బోండాలు, ఓవర్ హెడ్ ట్యాంకులు, ఫ్రిడ్జ్ బ్యాక్ డోర్, డిస్పోజబుల్ గ్లాసులు, మూతలు వంటివి ఉన్నట్లయితే వాటిని నిర్మూలించాలని, నిర్మూలించకపోతే వాటిలో చేరిన నిలవనీటిలో డెంగీ వ్యాధి కి కారణమయ్యే దోమ గుడ్లు పెడితే రెండు రోజుల్లో దోమగా మారుతుందన్నారు. ఈ దోమ వల్ల డెంగీ వ్యాధి సోకుతుందని ప్రజలకు సూచించారు. అదే కాకుండా ఇంటింటికి వెళ్లి నిలువ నీటిని పారబోసి ప్రజలకు జాగ్రత్తలు సూచించారు. సచివాలయ పరిధిలోని అన్ని గ్రామాల్లో యాంటీ లార్వా ఆపరేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని కాచి వడపోసిన నీటిని తాగాలని, నిలువ పదార్థాలు తినరాదని, ఏఎన్ఎం సుగుణ కుమారి సూచించారు.

# తలారి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు



**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమ అరెస్ట్ చేశారని తొందర్లోనే కడిగిన ముత్యములే బయటికి వస్తారని కొవ్వూరు వైసీపీ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు అన్నారు బుధ వారం కొవ్వూరు నియోజకవర్గం ఇన్చార్జి తలారి వెంకట్రావు నాయకులుతో కలిసి సర్వ మత ప్రార్థనలు చేశారు కొవ్వూరు పట్టణంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయం, గోదావరి మేరీ మాత చర్చ, సావిత్రి నగర్ లో మసీదులో సర్వమత ప్రార్థన చేశారు. అనంతరం తలారి వెంకట్రావు మాట్లాడుతూ రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ని చంద్రబాబు నాయుడు కుట్ర రాజకీయాలు చేసి అక్రమంగా అరెస్టు చేశారని ఆయన ఆరోగ్యంగా ఉండాలని ఇబ్బం దులు లేకుండా తొందర్లోనే బెయిల్ పై బయటకు రావాలని చంద్రబాబు నాయుడు కూడా బెయిల్ పై బయట ఉన్నారు అని ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదని లేనిపోని లిక్కర్ స్కామ్ తీసుకొచ్చి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని తొందర్లోనే కడిగిన ముత్యములే బయటకు వస్తారని ఆయన అన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కంటమణి రమేష్ కొవ్వూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం వాణిజ్య విభాగపు అధ్యక్షులు అంకుల్ లిల్లీ వెంకట పద్మలీల దేవగుప్తాపు లక్ష్మణరావు, వెంద్ర సూరిబాబు గంద్రోతు సురేంద్ర సుంకర సత్యనారాయణ, ఉప్పులూరి సూరిబాబు జుట్టుగా ఏడుకొండలు తదితరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అమావాస్య అన్నదానం



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమావాస్యను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం పోచమ్మ ఆలయ ప్రవేశ ద్వారం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ప్రతి నెల అమావాస్య రోజున అన్నదనం కార్యక్రమం వైశ్య నాయకులు తెలియజేశారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు శ్రీనివాస్ గుప్తా, మరి మల్ల వెంకటేశం గుప్తా, సిద్ది చక్రధరూ గుప్తా, కృష్ణమూర్తి గుప్తా, సిద్ది శ్రీధర్ గుప్తా, ఓర విట్టల్ గుప్త, తుప్తేవార్ శివకుమార్ గుప్తా, రాము గుప్తా, కాపర్తి శ్రీధర్ గుప్తా, బొందుగుల రాజేందర్ గుప్తా పలువురు యువ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి ,జూలై 24:**

గట్టుప్పల్ మండలం తేరటుపల్లి లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తాజా మాజీ ఎంపిటిసి గౌరిగ సత్తయ్య పార్టీ నాయకులతో కలిసి కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ తోపాటు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ భవిష్యత్ నాయకుడు కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యమని, రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మండలి కృష్ణ,పంకేర్లనరసింహ,బొట్టసుప్రీం,పగిళ్లసైదులు, చలమల్ల శేఖర్ రెడ్డి, కట్ట స్వామి, పగిళ్ళ కొండయ్య, ఓర్సు రాములు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# శాఖ గ్రంథాలయంలో కీ.శే.అయ్యంకి వెంకట రమణయ్య జయంతి వేడుకలు



**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం శాఖా గ్రంథాలయంలో ఇన్చార్జి లైబ్రేరియన్ ఎం సాయి లక్ష్మీ జోగేశ్వరి ఆధ్వర్యంలో గురువారం గ్రంథాలయ పితామహుడు, గ్రంథాలయ ఉద్యమకారుడు, పత్రికా సంపాదకుడు, ఆయుర్వేద, ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తుడు అయిన పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య జయంతి వేడుకలు ను ఘనంగా నిర్వహించారు. కీ.శే. పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య ఆంధ్ర భారతి వంటి సాహిత్య పత్రికలను స్థాపించారన్నారు. భారతదేశం అంతటా ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో వేలాది ప్రజా గ్రంథాలయాలను స్థాపించారని, రమణయ్య బరోడా మహారాజు నుండి గ్రంథాలయ పితామహ పురస్కారాన్ని అందుకొన్నారని తెలిపారు. అయ్యంకి వెంకట రమణయ్య గ్రంథాలయ రంగానికి చేసిన సేవలను గుర్తుచేసుకునేందుకు మంచి సందర్భమని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయం పాఠకులు,పాల్గొన్నారు.

# సూర్యఘర్ వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చు: ఏఈ వెంకటరావు



**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

సూర్యఘర్ ఏర్పాటు వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చని చీడికాడ విద్యుత్ ఉపకేంద్రం ఏ ఈ ఎన్ వెంకటరావు అన్నారు. చీడికాడ సచివాలయంలో గురువారం సూర్యఘర్ పై పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య ఘర్ ఏర్పాటుతో ఒక యూనిట్ జనరేట్ చేస్తే రెండున్నర కిలోల బొగ్గు వల్ల ఏర్పడు కాలుష్యాన్ని నివారించగలమన్నారు. ప్రస్తుతం కాలుష్యం అధికం కావడంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ప్రభుత్వ సహకారంతో సూర్యఘర్ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్ చంద్రశేఖర్ ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ఒక యూనిట్ జనరేట్ చేసేందుకు 30 వేల సబ్సిడీతో 50వేల రుణం అందిస్తుందన్నారు. ప్రజలు తమ అవసరాన్ని బట్టి సూర్యఘర్ ఏర్పాటు చేసుకోనేందుకు సంబంధిత అధికారులను సంప్రదిస్తే బ్యాంకర్లతో మాట్లాడి తగిన రుణ సహకారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ సూర్యఘర్ ఏర్పాటుకు శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. సూర్య ఘర్ ఏర్పాటుకు ప్రజలు ముందుకు వస్తే తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామములోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు మున్సిపాలిటీ కి సహకరించాలి



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పట్టణంలోని 44 వ వార్డు నందు గురువారం నాడు మున్సిపాలిటీ ఆద్వర్యంలో 100 రోజుల పట్టణ ప్రగతి లో భాగంగా స్వచ్ఛ సూర్యాపేట అవగాహన కార్యక్రమం వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ హన్మమంతరెడ్డి, తాజా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరుచేసి ఇంటివద్దకు వచ్చే మున్సిపల్ ట్రాక్టర్ కు ఇవ్వాలని అన్నారు. వార్డు నుండి ఇంటి పన్నులు 100% వసూలు అవుతున్నాయని అన్నారు. వార్డు లో మున్సిపల్ సిబ్బంది, పారిశుద్య కార్మికుల పనితీరు బాగుందని , సూర్యాపేటలో 44 వవార్డుకు ఉత్తమ వార్డు అవార్డు, కక్కిరేణి శ్రీనివాస్ కు ఉత్తమ కౌన్సిలర్ అవార్డు వచ్చిందని, గత ఐదేళ్ల నుండి సహకరిస్తున్న సిబ్బంది కి, అధికారులకు అభినందనలు తెలిపారు.. మిషన్ భగీరధ నీటిని వృధా చేయ వద్ద ని అన్నారు. పొదుపు సంఘాలలో రుణాలు తీసుకుని వ్యాపారాలు చేస్తున్న వారు ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు లో ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ కిరణ్, డీఇ సత్యా రావు, సానిటరి ఇన్స్‌పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎ ఇ తిరుమలయ్య, ఆర్ ఐ లు గౌసుద్దీన్, ఇండ్ల మనోజ్, యాదగిరి, మెప్మా స్వేత, శివప్రసాద్ , సయ్యద్ సమి, హరితహారం సిబ్బంది, ఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా తారక రామారావు జన్మదిన వేడుకలు



మద్దిరాల నీలగిరి వార్త జూలై 25

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం లో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో గురువారం మండల పార్టీ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఎస్ఏ రజాక్ కేకు కట్ చేసి ముందుగా కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా నాయకులు రవీందర్రావు బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు జిలకర చంద్రమౌళి భద్రారెడ్డి కోడి శ్రీను వడ్డానం మధుసూదన్ వల్లపు యాకయ్య దామెర్ల వెంకన్న మల్యాల నరసయ్య బద్దం అమృతారెడ్డి సంజీవరెడ్డి సూరినేని తిరుమల్ రావు సూరారపు రాజు వెలుగు వెంకన్న రేసు వెంకన్న ఉపేందర్ నల్ల మధు పల్లా శ్రీకాంత్ గోల్కొండ మల్లేష్ ఎల్. వెంకన్న తోట మురళి పొన్నం పెద గండయ్య చామకూరి మల్లయ్య రాంపాక నాగరాజు పగిండ్ల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పల్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### బీఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు



గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూలై 24:

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం గట్టుపల్ మడల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్ మాట్లాడుతూ %-% "తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ కేటీఆర్ అండగా నిలిచి అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర సాధనలో కేటీఆర్ పాత్ర మరువలేనిది. రాష్ట్ర ఏర్పాటైన తర్వాత ఐటీ శాఖ మంత్రిగా ఎన్నో పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు," అని కొనియాడారు. అలాగే, సీఎం కేసీఆర్ పది సంవత్సరాల పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల విజయవంత అమలులో కేటీఆర్ పాత్ర ప్రధానమని తెలిపారు. ఈ వేడుకలో తెరటుపల్లి మాజీ ఎంపీటీసీ గౌరి సత్తయ్య, మాజీ సర్పంచులు కర్నాటి అశోక్, ముత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి చంద్రయ్య, పున్న కిషోర్, చిలుకూరి ఆంజనేయులు, కర్నాటి అబ్బయ్య, దోర్నాల అమరేందర్, భీమగోని యాదయ్య, మండలి కృష్ణ, తిరందాసు ఆనందు, పున్న ఆనందు, బోట్ల సుప్రీం, రాంబాబు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ పురపాలక ఆధ్వర్యంలో వన మహోత్సవం






దేవరకొండ నీలగిరి వార్త

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ, పురపాలక సంఘం ఆధ్వ ర్యంలో గురువారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి , మున్సిపల్ కమిషనర్ వై .సుదర్శన్ మాట్లాడుతూ ఒక మార్పు - అభివృద్ధికి మలుపు 100 రోజుల కార్యక్రమంలో భాగంగా దేవరకొం డ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద మొక్కలు నాటే కార్యక్ర మాన్ని జూనియర్ గర్ల్స్ కళాశాల విద్యార్థినీలు వార్డ్ ఆఫీసర్స్ ఆర్పీలు లయన్స్ సభ్యులతో కలిసి మొక్కలు నాటినట్లు తెలి పారు . విద్యార్థిని మరియు విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త నీ వేరు చేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని, వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు వీధి కుక్కల ప్రవర్తన వాటి నుంచి తీసుకోవాల్సిన రక్షణ చర్యల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వచ్ఛ సర్వేక్షన్ 2024 25 లో భాగంగా మన దేవరకొండ పట్టణానికి ఉమ్మడి నల్గొండలో ప్రథమ (ఉత్తమ) ర్యాంకు రావడం జరిగింది .తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉన్న 143 మున్సిపాలిటీలలో మన దేవరకొండ మున్సిపాలిటీకి 21వ ర్యాంకు రావడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్, మున్సిపల్ స్టాఫ్ మరియుసిబ్బందిని శాలువాతో ఘనంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ లకుమారపు మల్లయ్య, ఫాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, డాక్టర్ పిజె శ్యామ్ సన్ , సముద్రాల ప్రభాకర్ , నీల బుచ్చయ్య, తిప్పర్తి రుక్మారెడ్డి ,ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్, కర్నాటి పురుషోత్తం వనం బిక్షమయ్య, కర్నాటి గోవర్ధన్, రఘురాం నాయక్, చిలుకూరి కాశీనాథ్, బలరాం యాదవ్, దినేష్ ,లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు లయన్స్ క్లబ్ కృషి




### లయన్స్ క్లబ్ పురపాలక ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ఆవరణలో వనమోహత్సవం పర్యావరణం పై ర్యాలీ అవగాహన



దేవరకొండ నీలగిరి వార్త

ప్రకృతి పర్యావరణం విస్తరించడానికి పల్లెలు మొదలుకొని పట్టణాల వరకు ప్రతి ఇంట నాలుగు మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవర కొండ ప్రెసిడెంట్ ఇడం రాములు అన్నారు. దేవరకొండ పురపాలక లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో గురువారం స్థానిక కొత్త బస్టాండ్ రహదారిలో వనమోహత్సవం లో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థినిలకు మొక్కలు పర్యావరణం ప్రకృతిపై అవగాహన కల్పించామని పచ్చదనాన్ని పెంపొం దించేందుకు రాష్ట్రస్థాయిలో దేవరకొండకు 21 ర్యాంకు రావడం జరిగిందని భవిష్యత్తులో దేవరకొండ మున్సిపా లిటీకి మరిన్ని అవార్డులు రావడం కోసం కృషి చేయాలని తెలిపారు. సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి కోశాధికారి చిలుకూరి వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్ వై . సుదర్శన్, శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్, పర్యావరణ ఆఫీసర్ శక్రు నాయక్ , మేనేజర్ రాకేష్, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, లయన్స్ సభ్యులు వస్కుల సత్యనారాయణ, ఎస్ రాము చౌహన్ , డాక్టర్ పి జె శ్యాంసన్, సముద్రాల ప్రభాకర్, వనం బిక్షమయ్య, తిప్పర్తి రుక్మారెడ్డి, నీల బుచ్చయ్య కర్నాటి పురుషోత్తం , కర్నాటి గోవర్ధన్ , రఘురాం నాయక్, బలరాం యాదవ్, దినేష్ , చిలుకూరి కాశీనాథ్, వార్డ్ ఆఫీసర్స్, ఆర్పీలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మకు గ్రాట్యుటీ అందజేత



నీలగిరి వార్త, సూర్యాపేట:-

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ వెంకట్రావు గురువారం నాడు ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో అర్చక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి,అర్చక ఇన్సూరెన్స్ హెల్త్ కార్డుల గురించి మరియు పెన్షన్ ఏర్పాట్లపై సమీక్ష ఏర్పాటు చేశారు. ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ఏ విధంగా అర్చకులకు, ఉద్యోగులకు, ధూప దీప నైవేద్య అర్చకులకు బెనిఫిట్స్ ఏ విధంగా వస్తాయో దానికి అనుగుణంగా ఒక ప్రణాళిక రూపొందించి ఇవ్వడం వలన అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుండి నిధులు కేటాయించడానికి అవకాశం ఉంటుందని కమిషనర్ వెంకట్రావు పేర్కొన్నారు. వారం రోజులలో పూర్తిస్థాయి నివేదిక అందించాలని అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు కు సూచించారు.

హైదరాబాదు లో గల దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ వెంకట్రావు చేతుల మీదుగా ప్రప్రదమంగా అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుండి రిటైర్డ్ అయినటువంటి అర్చకుడు వలివేటి వీరభద్ర శర్మ సూర్యాపేట అన్నపూర్ణ సమేత విశ్వనాథ టెంపుల్ అర్చకునికి గ్రాట్యూటీ 8 లక్షల రూపాయల పత్రమును అందజేశారు. అంతే గాక పాపమ్మ స్వీపర్ రామలింగేశ్వర స్వామి టెంపుల్ రిటైర్మెంట్ అయినందున 8 లక్షల గ్రాటివిటీ, బాలకృష్ణ అర్చకులు రామలింగేశ్వర స్వామి టెంపుల్ ఆరోగ్య భీమా కింద 3 లక్షలు మరియు రఘుపతి మెడికల్ కింద 15000, సుహాస్ ఆశాయి అర్చక నీలకంఠేశ్వర స్వామి టెంపుల్ నిజామాబాద్ కూతురి మ్యారేజ్ కొరకు రెండు లక్షల రూపాయలు అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుండి విడుదల చేస్తూ వారికి మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, వెల్ఫేర్ బోర్డు సభ్యులు కాండూరి కృష్ణమాచారి, జక్కాపురం నారాయణస్వామి, ధూపదీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీకాంత్ స్వామి,అర్చక వెల్ఫేర్ బోర్డు రాష్ట్ర అధికారి అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్ రావు,డి సి కృష్ణ ప్రసాద్, వివిధ జిల్లాల నుండి వచ్చినటువంటి అర్చకులు, అర్చక రాష్ట్ర జేఏసీ కన్వీనర్ బద్రి నారాయణ చార్యులు, పరాశరం రవీంద్ర చార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం



నీలగిరి వార్త, సూర్యాపేట:-

జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో గురువారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర కార్యదర్శి నకిరికంటి నాగరాజు, కోశాధికారి సోమా అశోక్, ఈగ వెంకటేశ్వర్లు, సోమా సుమన్, బీరవెల్లి రామ్మూర్తి, సోమా రవి, వాసా కృష్ణ, శీలా శంకర్, ఇల్లెందుల నవీన్, అంతటి శ్రీను, ఓరుగంటి శేఖర్, ధరూరి రాఘవాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై బి ప్రవీణ్ కుమార్



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:జూలై 24

మునగాల:మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రయాణ సమయంలో జాగ్రత్త వహించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..ముఖ్యంగా వాహన దారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు,ముట్టుకోకుండా, అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగాఉండాలని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్అధికారులకుతెలపాలనికోరారు. చెరువులు,వాగులు, కుంటలు, నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహిం చినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు. పాత పాడుబడ్డ ఇళ్లలోనివసించరాదని,బావులవద్దజాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు 100 కాల్ చేస్తే ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగాఉంటారని తెలిపారు.

## తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేసిన ఉపాధ్యాయులు



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: జూలై 24

యు.ఎస్.పి.సి భాగస్వామ్య ఉపాధ్యాయ (యుటిఎఫ్,టిపిటిఎఫ్) ఉపాధ్యాయ సంఘాల పరిష్కారం కోసం మూడంచల ఉద్యమ కార్యాచరణలో భాగంగా మొదటి దశలో మునగాల మండల తాసిల్దార్ రామకృష్ణారెడ్డి,కి వినతి పత్రాన్ని అందజేశారు. అందులో ప్రధానంగా జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి పాఠశాల లో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా సవరించాలని ,అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలని ,పిఆర్సిని వెంటనే అమలు చేయాలని ,తదితర డిమాండ్లపై తాసిల్దార్‌కు మెమరాండంను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ స్టేట్ కౌన్సిలర్ బిక్షం ,యుటిఎఫ్ మునగాల మండల అధ్యక్షులు విక్రమ్ రెడ్డి ,అదేవిధంగా ప్రవీణ్, నాగ బ్రహ్మచారి ,రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## సమాజ రక్షణలో యువత ముందుండాలి

### సీ.ఐ.రామకృష్ణారెడ్డి

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: జూలై 24

మునగాల:నేరాల నివారణలో యువత భాగస్వామ్యం కావాలి అని, సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత పెద్దవారికి వివరించాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు, బుధవారం జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు పోలీస్ ప్రజాభరోసా కార్యక్రమంలో భాగంగా మునగాల మండల మోడల్ పాఠశాల నందు మునగాల పోలీసు అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, కాన్ఫిడెంట్ బిల్డింగ్, మంచి అలవాట్ల పట్ల అవగాహన కల్పించారు. యువత భాగస్వామ్యం కావాలని మంచి నడవడిక ఉండాలి నేటి యువతి దేశానికి రేపటి భవిష్యత్తు అన్నారు. ఇలాంటి యువతి చెడు వ్యసనాలకు గురి అయి శక్తిని నెరవేర్యం చేసుకోవద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# మండల తెలుగుదేశం అధ్యక్షులుగా సన్యాసమ్మ (సంధ్య)





**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. మండల కేంద్రంలో అరకు నియోజకవర్గం ఇన్చార్జి శివేరి. దున్నుదొర, అరకు నియోజకవర్గ అబ్జర్వర్ కరణం. శివరామకృష్ణ, మండల అబ్జర్వర్ వడివేలు. పాండురాజు ఆధ్వర్యంలో మండలంలో గల 23 పంచాయతీల అధ్యక్షులు కార్యదర్శుల సమక్షంలో మండల కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మండల బాడీ ఎన్నికల్లో మండల పార్టీ అధ్యక్షులుగా కిల్లో.సన్యాసమ్మ (సంధ్య), ఉపాధ్యక్షులుగా, పాంగి కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కొంతేరి. జగత్రోయ్, ఉప కార్యదర్శిగా బొగడయిత్ .రామారావు, సంయుక్త కార్యదర్శిగా మండి ప్రభాకర్, కార్యనిర్వహణ కార్యదర్శులుగా కీరసాని లోకి రావు, కిముడు ఉర్దాబ్, సెక్రటరీలుగా వంతాల లక్ష్మణ్, వంతాల గణపతి, కోశాధికారిగా వంతాల జగదీశ్వర రావు, ఉప కోశాధికారిగా కిరసాని. పద్మనాభం, రైతు అధ్యక్షులుగా వనుగు. రామ్మూర్తి, ఉప రైతు అధ్యక్షులుగా కిముడు నీలకంఠం, తెలుగు యువత అధ్యక్షులుగా మజ్జి. చిన్నిబాబు, ఉప యువత అధ్యక్షులుగా కిల్లో సూర్యనారాయణ, తెలుగు యువత కార్యదర్శిగా పాంగి . నీలాంబరం, తెలుగు మహిళా అధ్యక్షులుగా పలాసి సుబ్బలక్ష్మి, ఉప మహిళా అధ్యక్షులు గా సీసా రత్నమ్మ, సోషల్ మీడియా కమిటీ గా కోడా . శివశంకర్, కుంద్రియ. సాధురం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ ముంచింగ్పుట్ మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని రానున్న స్థానిక సంస్థ గత ఎన్నికల్లో 23 పంచాయితీల్లో 23 స్థానాలు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుని మండల కేంద్రంలో తెలుగుదేశం జెండాను ఎగరవేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# రైతులకు ఉచితంగా రాజ్మా విత్తనాలు పంపిణీ

## విత్తనాలను ప్రతి రైతు సద్వినియోగం కోవాలి

## దారెలా సర్పంచ్ పాండురంగ స్వామి



**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి రైతులకు రాజ్మా విత్తనాలను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ రైతులకు ఉచిత రాజ్మా పిక్కలు పంపిణీ చేస్తున్నామని దీనిని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని విత్తనాలు కావాలసినవారు పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని రైతులు వరి నాటు వేసే ముందు ఆవు మూత్రంతో తయారు చేసిన భీజామృతం లో వరి నాట్లు పిలకలు వెళ్లెవరకూ ముంచి నాటడం ద్వారా వరి నాట్లకు తెగుళ్లు ఉధృతం ఉండదన్నారు అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు పండించే పంటలకు అవగాహనా పెరుగుతుందని ప్రజల్లో అవగహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ అధికారి స్థానిక ఎంపీటీసీ పాంగి మల్లికార్జున ఉప సర్పంచ్ మధు, వార్డు మెంబెర్ కేశవ, గణపతి,లోలిత్,సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోగా డైట్ కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

## విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా

**ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో జూలై 24:**

నిర్దిష్ట గడువులోగా డైట్ కళాశాల భవన నిర్మాణ, ఆధునికీకరణ అదనపు సదుపాయాల పనులు పూర్తి చేయాలని విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ.నవీన్ నికోలస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి గురువారం ఖమ్మం డైట్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణ, ఆధునీకరణ అదనపు సదుపాయాల పనులను పరిశీలించారు.విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ డైట్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణ పనులు, ఆధునీకరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, ప్రస్తుతం చేసే పనులు చాలా కాలం వరకు ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. డైట్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణం, ఆధునీకరణ పనుల పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. పనులలో నాణ్యతను పరిశీలించిన తర్వాతే పూర్తి స్థాయి బిల్లు పేమెంట్ జరుగుతుందని స్పష్టం చేశారు. అవసరమైన ఫర్నీచర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తి చేసి ప్రారంభించేలా సిద్ధం చేయాలని అన్నారు. డైట్ కళాశాల పనులను అదనపు కలెక్టర్ రెగ్యులర్ గా మానిటర్ చేయాలని విద్యా శాఖ కార్యదర్శి సూచించారు.ప్లాస్టరింగ్ పనులు ప్రాధాన్యతతో పూర్తి చేయాలని అన్నారు. డైట్ కళాశాల పనులను పర్యవేక్షించే ఇంజనీరింగ్ అధికారులకు ఫీల్డ్ లెవల్ లో బయోమెట్రిక్ పెట్టాలని, ఇంజనీరింగ్ అధికారులు అదనపు కలెక్టర్ కు రిపోర్ట్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్.జె.డి. సత్యనారాయణ రెడ్డి, జెడిఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జెడి వెంకట నర్సమ్మ, కెజిబివి రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ హెచ్. హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ. బిడిఆర్ఎస్ మంజరి,సి.ఎస్.ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి - జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, స్టేట్ జిసిడిఓ. శిరీష, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, సీఎంఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలకు వివరిస్తాం

## త్వరలో వైకాపా నాయకులు గ్రామల్లోకి



**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మోసాలపై, ఆరాచక పాలనపై ప్రజలకు వివరించేందుకు పంచాయితీలతో పాటు గ్రామ కమీ టీలు వేసి కూటమి పాలనపై ప్రజలకు వివరించే కార్యక్రమని చేపడుత న్నమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాంగి .పరశురావ్ ఎ, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందర్రావులు తెలిపారు. ఈసందర్భంగా గుర వారం వారు మండలంలోని ముఖ్య నాయకులతో సమావేశం ని ర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకా లతో పాటు పలు రకాల వాగ్దానాలు ఇచ్చి వాటి అమలులో ఘెరంగా విఫలమైన కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. కూటమి ప్రభ త్వం ఏర్పడి ఏడాది గుడుస్తున్న ఇచ్చిన హామీల్లో 4 వేలు పించన్ తప్ప ఏ ఒక్క హామి నెరవేర్చలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన గురించి ప్రతీ గడపగడప వెళ్లి వివరించాలన్నారు. జగనన్న ప్రభుత్వం హయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిలైన సూపర్ సిక్స్ వల్ల ఎంత నష్టపోయరో క్లుప్తంగా వివరించాలన్నారు. ఈసందర్భంగా గ ంటసీమ, సొవ్వా సర్పంచ్లు గుమ్మ నాగేశ్వరరావు, ఆశోక్, తూటంగి ఎంపీటీసీ రామరావు, పోతంగి వైస్ సర్పంచ్ శెట్టి జగ నాయుడు, నాయకులు బాకా సింహాచలం, సీహెచ్ కృష్ణరావు, సోసల్ మీడియా నియోజక వర్గ కన్వినర్ నరసింగ్రావు, మాజి ఎంపీటీసీ మహదేవ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో “ లైంగిక వేధింపుల”పై అవగాహన



**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గురువారం డబ్ల్యూ ఈ సి వారి ఆధ్వర్యంలో లైంగిక వేధింపుల చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ సమన్వయకర్త డాక్టర్ లక్ష్మీ మంగమ్మ కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు కళాశాలలో అధ్యాపకులకు విద్యార్థిని విద్యార్థులకు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉమెన్స్ ఎంపవర్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులుగా ఈ చట్టాలను తెలుసుకొని జాగ్రత్త వహించాలని తెలియజేశారు. విద్యార్థినులకు ఎలాంటి లైంగిక వేధింపులు ఎదుర్కొన్నా మహిళా అధ్యాపక బృందానికి తెలియచేయాలని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా “గుడ్డచ్ బ్యాడ్ టచ్ “అనే విషయాలు తెలుసుకొని జాగ్రత్త వహించాలని తెలియజేశారు.డాక్టర్ లక్ష్మీ మంగమ్మ మాట్లా డుతూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ స్త్రీలపై జరుగుతున్న సెక్సువల్ హెరాస్మెంట్ పై వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# పిల్లల సమగ్ర అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

## కారేపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను

## ఆకస్మికంగా తనిఖీ చేసిన యోగితా రాణా



**ఖమ్మంనీలగిరి వార్తా బ్యూరో/సింగరేణి, జూలై -24:**

మోడల్ స్కూల్స్‌లో చదివే పిల్లల సమగ్ర అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అన్నారు.విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ. నవీన్ నికోలస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి గురువారం సింగరేణి మండలం, కారేపల్లి మోడల్ స్కూల్, హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు.
విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ నిర్వహణలో పూర్తి పారదర్శకత ఉండాలని అన్నారు. పిల్లలను ఇంటరాక్ట్ చేస్తూ వారి సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు చేతులు కడగటం వంటి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. మోడల్ స్కూల్ పరిసరాల్లో పిచ్చి మొక్కల తొలగింపు రెగ్యులర్ గా జరగాలని అన్నారు.
పీఎం శ్రీ మోడల్ స్కూల్స్ క్రింద రాష్ట్రంలో 116 పాఠశాలలు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. పీఎం శ్రీ పథకం క్రింద లైబ్రరీ గ్రాంట్స్ తో ప్రతి పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటు, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, పాఠ్యాంశాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు చిన్న పిల్లల నీతి కథల పుస్తకాలు, చందమామ, బాల మిత్ర వంటి మ్యాగజైన్ లు అందుబాటులో పెట్టాలని, పిల్లలకు రీడింగ్ హ్యాబిట్ పెంచాలని అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్.జె.డి. సత్యనారాయణ రెడ్డి, జెడిఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జెడి వెంకట నర్సమ్మ, కెజిబివి రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ హెచ్. హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ. బిడిఆర్ఎస్ మంజరి, సి.ఎస్.ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి - జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, స్టేట్ జిసిడిఓ. శిరీష, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎంఈఓ జయరాజ్, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ. రవీందర్, ప్రిన్సిపాల్ ప్రేమ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు: మంత్రి పొంగులేటి



**ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరోజూలై -24**

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60 వ డివిజన్ రామన్నపేటలో రూ. 96 లక్షలతో, 59వ డివిజన్ దానవాయిగూడెం లో రూ. 100 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్, డ్రెయిన్ ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసి, కార్తికేయ ఫంక్షన్ లో 1, 59, 60 డివిజన్ల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఒక్కటిన్నర సంవత్సరాలు అయిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరంట్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, క్రొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హాస్టల్ పిల్లలకు 40 శాతం మెస్, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీల పెంపు, ఉగాది నుండి పెద్దోళ్ళు తినే సన్న బియ్యం రేషన్ కార్డు పేదలందరికి ఇవ్వడం, రేషన్ కార్డుల్లో కొత్త పేర్లు చేర్చడం, అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు వంటివి అనేకం ఉన్నాయన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి అన్నారు.
కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజల పన్నులు, డబ్బు, ఈ ప్రాంత అభివృద్ధి కే ఇస్తున్నామన్నారు. అవసరమున్న ప్రతి చోట సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రాని వారు బాధపడవద్దని, అర్హులైన అందరికి అందజేస్తామని, పేద వారందరికీ న్యాయం చేస్తామని తెలిపారు.
కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, మంత్రివర్యుల మార్గదర్శకాల మేరకు పాలేరు నియోజకవర్గంలోని 3 డివిజన్లలో రూల్స్ ప్రకారం, న్యాయంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు చేశామన్నారు. మంజూరు పత్రాలు పొందిన వారు వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అని, మొదటి విడతలో రాని వారికి, తదుపరి విడతల్లో వస్తాయని, ఎవ్వరు ఆందోళన చెందకుండా సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, మునిసిపల్ ఇ ఇ కృష్ణ లాల్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఆర్ అండ్ బి ఇఇ పవార్, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కొలువుతీరనున్న కలియుగ దైవం

.....తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం
.....టీ.టీ.డీ చైర్మన్ బీ.అర్.నాయుడు కు ఆలయ నిర్మాణం ప్రతిపాదన చేసిన మంత్రి తుమ్మల
ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జులై 24
.....మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో టీ.టీ.డీ బృందం అల్లీపురం....రఘునాథపాలెం మండలం లో స్థల పరిశీలన
......వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం.. భారీ కళ్యాణ మండపం నిర్మాణం కు స్థల పరిశీలన చేసిన ఆలయ స్థపతి రవి కాంత్ బృందం.
టీ.టీ.డీ ఎస్.ఈ జగదీశ్వర్ రెడ్డి
ఇ .ఇ సురేందర్ నాథ రెడ్డి
ఢీ.ఇ.ఇ నాగభూషణం
ఎలక్ట్రికల్ ఈ.ఈ రవిశంకర్ రెడ్డి
ఏ ఈ జగన్మోహన్ రావు
మంత్రి తుమ్మల కామెంట్స్
.ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిలో నాలుగు దశాబ్దాలుగా భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో ప్రజాసేవ
.సీతారామ ప్రాజెక్ట్...ఎన్టీఆర్‌వరద కాలువ...భక్త రామదాసు లిఫ్ట్... మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లతో భూములు సస్య శ్యామలం
జాతీయ రహదారులుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాప్రగతి బాటలు
.ఆయిల్ పామ్ సాగు విస్తరణతో లక్షలాది రైతుల కుటుంబాల్లో సంతోషం నింపేలా బాటలు.ఖమ్మం నగరానికి మున్నేరు పై హై లెవల్ బ్రిడ్జి లతో ప్రగతి బాటలు
ఖమ్మం నగరానికి ఐకాన్ గా ముందు తరాలకు గుర్తుండేలా టీ.టీ. డీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కు శ్రీకారం



# గంజాయి, సారా జోలికి పోవద్దు

## అరకులోయ సీఐ హిమగిరి



**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**

గంజాయి విక్రయాం, సేవించడం వంటివి చేస్తే చర్యలు తప్పవని అరకులోయ సీఐ హిమగిరి హెచ్చరించారు. ఈసందర్భంగా పోతంగి పంచాయితీ కోసంగి పనసపుట్టు గ్రామంలో డుంబ్రిగుడ ఎస్ఐ కె పాపినాయుడు ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి తనిఖీలు నిర్వహించి ఆయన గ్రామస్తులతో మాట్లాడారు. గంజాయి, సారా జోలికి పోవద్దని వాటిని అక్రమంగా రవాణా, సేవించడం వటింవి చేస్తే వారిపై కఠిన చర్యలు చేపట్టి జైల్కు పపుతమని హెచ్చరించారు. గ్రామ యువతతో వ మాట్లాడుతూ చేడు వ్యాసనాలకు బానిసై యువత రోడ్డు పాలై భవిష్యత్తు నాసనం చేసుకోవద్దని అన్నారు. చేడు వ్యసనల వలన నష్టలే తప్ప వ ఎంచి లేదని యువత క్రీడాల పట్ల శ్రద్ధ వహించాలని ఆయన కోరారు.

# ఘనంగా గుర్రం జాషువా వర్ధంతి వేడుకలు



**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం అంబేద్కర్ భవనంలో గురువారం గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాషువా చిత్ర పటానికి అంజలి ఘటించారు. మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల్లి వెంకటరావు మాట్లాడుతూ, సమాజాన్ని తన కవితలతో, ఆధునిక తెలుగు కవులులో స్థానం పొందిన కవి గుర్రం జాషువా సామాజిక ప్రయోజనం ఆశించి రచన చేశాడు అన్నారు. తక్కువగా భావించబడ్డ కులంలో జన్మించినందున అనేక అవమానాలు ఎదుర్కొన్నాడు. కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని ఈ మూఢాచార్యులపై తిరుగుబడ్డాడు అని తెలిపారు. ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు గుర్రం జాషువా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొత్తల ఈశ్వరరావు, మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూర్తా శ్రీనివాసరావు, మాదిగ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను ఆన్లైన్‌లో నమోదు చేయాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో జూలై- 24**

భూ భారతి క్రింద భూ సమస్యల పరిష్కారానికి స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్ కొనిజర్ల తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేసి, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. దరఖాస్తులకు సంబంధించి భూ భారతి ఆన్లైన్ పోర్టల్ లో నోటీసుల జారీ చేయాలన్నారు. భూ భారతి పోర్టల్ నియమ నిబంధనల మేరకు దరఖాస్తులపై పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తులకు నోటీసులు జారీ, ఆన్లైన్ నమోదు ప్రక్రియ పై అదనపు కలెక్టర్, అధికారులకు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కొనిజర్ల మండల తహసీల్దార్ ఎన్. అరుణ, అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మట్టెవాడ నూతన ఇన్స్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మట్టెవాడ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ స్పెక్టర్ కరుణాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2007 సంవత్సరం ఎస్.ఐ బ్యాచ్ కు చెందిన కరుణాకర్ ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఎస్. ఐ గా పని చేశారు. ఇన్స్ స్పెక్టర్ గా ఇంటెలిజెన్స్, సైబర్ క్రైం విభాగాల్లో పనిచేయడం పాటు, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హన్మకొండ, మహిళా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించారు.

